కథ

# వందశాతం ప్రేమ

''మొత ికి నిన్న నేను అనుకున్న ప్లాను క్సెస్ అయింది'' అంది ఊర్మిళ.

యూనివర్శిటీ క్యాంటీన్‌లో టీ ాగడానికి వచ్చినప్పుడల్లా తను కూర్చుండే సీట్లో కూర్చు ఉందామె. ఆమెతో బాటు కూర్చున్న స్నేహితురాళ్లలో త అనే అమ్మాయి- ''ఏమయ్యింది? ఆ రమేష్ నిన్ను నిజంగానే ప్రేమిస్తున్నాడా?'' అంది.

టీ సిప్ చేస్తూ ''ప్రేమా దోమా, వాడి మొహ . వాడికి 'స్వచ్ఛమైన ప్రేమ' అంత సీన్ లేదు. వాడికే కాదు, నాకు తెలిసిన లో తొంభై తొమ్మిది శాతం మందికి లేదు. ఓ చిన్న అబద్ధం ఆడేసరికి మ వెనక్కి తిరిగి చూడకుండా పారిపోయాడు రాస్కెల్'' అంది.

''ఏమయిందేమిటి?''

★★★

ఎప్పట్నుంచో ప్రేమ, ప్రేమ అంటూ వెంటపడుతున్న రమేష్‌ని ఆరోజు కాలేజీకి దగ్గరలో వున్న పార్కులో కలవడానికి ఒప్పుకుంది ఊర్మిళ. అతడు చాలా కాలం నుంచి ఆమె కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తూ ఉన్నాడు. రీసెర్చి కోసం యూనివర్శి లైబ్రరీకి వెళితే సినిమాల్లో లాగా పుస్తకాల అరల్లోంచి హఠాత్తుగా కనిపించి ాయ్ చెప్పటం, క్యాంటీన్‌కి టీ త్రాగడానికి వెళితే దూరపు సీట్లో తనవంకే స్తూ కూర్చోవడం లాంటి సన్నివేశాలు అప్పటికే చాలా చాలా జరిగాయి.

ఆమె విషయాన్ని అటో ఇటో తేల్చేద్దామని ోజు పార్కులో కలవడానికి ఒప్పుకుంది.

అయిదింటికల్లా అతడిని అక్కడ ఉండమని స్తే అతను నాలిగింటి నుంచే అక్కడ వెయిట్ చేయసాగేడు.

ఆమె తీరిగ్గా అయిదుంపావుకి వెళ్లింది.

ఆమె వెళ్లగానే, పార్కు చివరన ఉన్న ఐస్‌క్ కార్నర్‌కి వెళ్లి రెండు ఐస్ క్రీంలు తెచ్చి ఆమెకొకటి ఇచ్చాడు.

''తీసుకోండి ఊర్మిళా. నా ప్రేమ కూడా ఐస్‌క్రీం లాంటిదే. మీరు దాన్ని అంగీకరించి తింటే తియ్యగా ఉంటుంది. పోతే కరిగి, కారి, వలికిపోతుంది-నాప్రాణం లాగే'' అంటూ బరువైన డై ఒకటి చెప్పాడు.

ఆమె కనురెప్పలు జాలిగా ఆడించి-''అయ్యో అలాగా పాపం!'' అంది.

ఇద్దరూ పొదల దగ్గర ఉన్న బెంచీమీద కూ న్నారు. ఆమె దాన్ని తీసుకుని, అటూ ఇటూ చూస్తూ తింటూ ఉంటే డు సౌందర్య ఆరాధకుడి లాగా ఆమె వంకే చూస్తూ లోకాన్ని మరచిపోయి ఫీలింగ్‌తో కూర్చున్నాడు.

ఆమె దాన్ని తినడం పూర్తి చేసి అతని వంక సి, అప్పుడే గమనించినట్టు ''అయ్యయ్యో! మీరింకా ఐస్‌క్రీం కవరే ఓ చేయలేదు. కరిగిపోతుందండి'' అంది.

అతడు ఆరాధనగా చూస్తూ ''ఫరవాలేదు ఊర్మిళా. మీ వంక అలా చూస్తూ ఈ పాడులోకాన్ని మరచిపోవడంక ఐస్‌క్రీం తినడం నాకు ఏమంత ఎక్కువ ఆనందాన్ని ఇవ్వదు'' అన్నాడు.

ఆమె అయిపోయిన కప్పుని పొదలలోకి విసిరేసి, ''అయితే ఆ కప్పు కూడా ఇవ్వండి. నేను తింటూ ఉంటాను. మీరు నన్ను చూస్తూ ఈ పాడులోకాన్ని మరచిపోవచ్చు'' అంది.

''విత్ ప్లెజర్'' అన్నాడు సంతోషంగా ముఖంపెట్టి.

అది కూడా తినడం పూర్తయ్యాక, కప్పుని దూరంగా విసిరేసి, ''ఇప్పుడు చెప్పు ఇక్కడ మనం ఎందుకు కలిశాం?'' అంది.

''ఎందుకంటే...'' కాస్త తడబడి, ''నీకు తెలుసు కదా ఊర్మిళా. మళ్లీ ఎందుకు అడుగుతావు?'' అన్నాడు.

క్షణం మౌనం తర్వాత హఠాత్తుగా ఆమె చేతులు పట్టుకుని ''ఐ లవ్ యూ ఊర్మిళా...ఐ లవ్ యూ'' అన్నాడు.

''ఏమిటి నిజంగానే?'' అనుకుంది మనసులో. పైకి ఇబ్బందిగా నవ్వి చేతుల్ని విడిపించుకుంది.

''నువ్వు లేకుండా, మైగాడ్... నేను ఊహించుకోలేకపోతున్నాను''

''ఒక్కసారి ఊహించుకో రమేష్'' అంది. ''నేను లేకపోయినంత మాత్రాన ఏమీ అవదు. నువ్వు ఇంకో అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే, పెళ్లాం పిల్లలతో హాయిగా ఉండగలవు. అలా ఆనందంగా ఉన్నట్టు ఊహించుకో ఒకసారి''

''అది అసాధ్యం ఊర్మిళా''

''నాకు తెలుసు అది సాధ్యమే''

అతడు వాదించలేక దెబ్బ తిన్నట్టు చూశాడు. ''నువ్వు లేకుండా బ్రతకగలగడం సాధ్యమేమోగానీ అది ఆనందంగా మాత్రం కాదు ఊర్మిళా''

ఆమె ముందే ఆలోచించుకుని వచ్చిన అబద్ధం ఆడుతూ-''నన్ను పెళ్లి చేసుకున్నా నువ్వు ఆనందంగా ఉండలేవు రమేష్'' అంది.

''ఎందుకు ఉండలేను?''

''ఎందుకంటే... ఎందుకంటే... '' నాటకీయంగా తడబడింది.

''చెప్పు. ఎందుకు?''

''-నాకు లెప్రసీ కాబట్టి''

అతడు ప్రక్కనే బాంబు పడ్డట్టు అదిరిపడ్డాడు. అప్రయత్నంగా అతని శరీరం ఆమెకు అంగుళం దూరం జరిగింది. నిమిషం క్రితం ఆమె చేతుల్ని పట్టుకున్న తన చేతుల్ని భయంగా బెంచికి పాముతూ-''ఏమిటి నువ్వు చెప్తోంది?'' అన్నాడు దాదాపు అరచినట్టు.

''నిజం''

''నో! నేను నమ్మను. ఇంత అందమైన శరీరానికి కుష్టు రోగం ఉందంటే... ఇటీజ్ ఇన్‌క్రెడిబుల్. నాకు నమ్మశక్యం కావడం లేదు''

ఆమె తలవంచుకుని ముఖాన్ని విషాదంగా మార్చి, ''అంతా నేను చేసుకున్న పాపం రమేష్! అంతా నేను చేసుకున్న పాపం. పైకి కనిపించే ప్రదేశాల్లో లేదు కాబట్టి ఎవరికీ దాని గురించి తెలీదు. దీనివల్ల నా మనసు ఎంత క్షోభ అనుభవిస్తోందో ఆ భగవంతుడికే తెలుసు. మా అమ్మ అంటూ ఉంటుంది-ఏ జన్మలో ఏ పాపం చేసుకున్నానో... అన్నీ ఉన్నా ఆ దేవుడు ఇదొక్కటీ ఇలా రాసిపెట్టేడని...'' అంటూండగా-

అతడు బెంచీ మీద నుంచి లేచి ''నేను వస్తాను'' అంటూ కదలబోయాడు. ఆమె చటుక్కున అతని చేతిని పట్టుకుని ''ఆగు రమేష్'' అంది.

అతడా చేతిని విడిపించుకోవడానికి మరో చేతిని ఉపయోగించడం ఇష్టం

లేక ఆ చేత్తోనే గట్టిగా విదిలించాడు.

''ప్లీజ్ నన్ను క్షమించు''

ఆమె వెనుక నుంచి కసిగా న ...ంది. కంఠం మాత్రం జాలిగా మార్చి-''ఇదేనా రమేష్ నేను లేకుండ ...బతకలేనని నువ్వు చెప్పిన ప్రేమ?'' అంది.

-''మరేం చేయను?'' అన్నాడు మర ...పు చూస్తూ.

''నన్ను...నన్ను దయతో పెళ్లిచేసు ...లేవా?''

''నువ్వే చెప్పావు కదా, నిన్ను పెళ్లిచే ...కున్నా ఆనందంగా ఉండలేనని''

''అంటే... నీ పవిత్ర ప్రేమని... '' ఆ పదం ఒత్తి పలుకుతూ అంది...''అంతటి పవిత్రమైన ప్రేమని ...స్తూ, అబద్ధం ఆడి నిన్ను మోసం చేయలేక ఉన్న నిజం చెప్పేసిన ...కు-అలా చెప్పినం దుకు నువ్వు ఇచ్చే బహుమానం ఇదేనా ...మేష్?''

''నువ్వు చెప్పింది దేనికి? నేనీ పెళ్లి మానుకుంటాననే కదా. అది తెలిసినా నిన్నే పెళ్లిచేసు కోగలిగి ఉంటే, ఆ విషయం నువ్వు నాకు చెప్పకపో యినా అది మోసం అవదు. అంటే ఒక కుష్టు రోగిని ఎవడూ చూస్తూ చూస్తూ చేసుకోలే డని నీకూ తెలుసు కదా''

''కానీ...''

''ఇంక వాదనలు వద్దు. ప్లీజ్... న... క్షమించు. ఇలాంటి వాళ్లు గుడిమెట్లమీద, రైల్వే స్టేషన్లలోనూ ఉంటుంటారు. నీలాంటి వాళ్లతో కాపురా ...చేయడం ఎవరికైనా నర కమే. నువ్వు కూడా ఏ రైల్వే ప్లాట్‌ఫారమో ...మానుకుంటే మంచిది''


ఆమెకు అతని చెంప ఛెళ్లుమనిపించా ...పించింది. లెప్రసీ ఉన్న వాళ్లపై జాలి చూపించాల్సిందిపోయి, అసలు వా... మను షులు కారన్నట్టు అతడు మనిషి కానట్టు ...మాట్లా

**పి.వి.రామకృష్ణ**

డడం ఆమెకు విపరీతమైన కోపాన్ని తెప్పించింది. వీడిలాంటి వాళ్లకే సరైన జవాబు తరువాతి జన్మలలో రాస్తాడు దేవుడు.

అతడు ఇంకొక్క క్షణం అక్కడ ఉండడం ఇష్టం లేనట్టు వెనక్కు చూడకుండా వడివడిగా వెళ్లిపో యాడు. ఆమె అతని వంక చూస్తూ కసిగా నవ్వుకుంది.

★★★



విన్న ముగ్గురు స్నేహితురాళ్లలో ఇద్దరు ఏమీ మాట్లాడలేకపోయారు. కవిత మాత్రం-''అతను చేసిన దాంట్లో తప్పేముంది?'' అంది.

''అంటే?''

''అంటే...'' అంటూ ఆమె ఏదో చెప్పబోయేంతలో, ''ఎక్స్‌క్యూజ్‌మీ...''అన్న పిలుపు వినిపించింది. తిరిగి చూస్తే తిలక్.

''ఊర్మిళా...ఇఫ్ యూ డోన్ట్ మైండ్, టీ త్రాగడం అయిపోయాక ఓసారి వస్తావా, నీతో కొంచెం మాట్లా

డాలి'' అన్నాడు.

ఆమె కప్పులో మిగిలిన టీని ఆఖరుసారి ్ చేసి, బిల్ పధ్నాలుగు రూపాయలూ ట్రేలో పెట్టి, స్నేహితురాళ్ల వంక చ ), ''ఇప్పుడే అలా వెళ్లొస్తానే'' అంది.

'వీడు ఇంకోడు కాబోలు' అనుకుంటూ ాళ్లు తలలూపారు.

★★★

వాళ్లిద్దరూ నడుచుకుంటూ అదే పార్కు వెళ్లారు.

దారిలో అతనేమీ మాట్లాడలేదు.

పార్కుకి వెళ్లాక మాత్రం రమేష్‌లాగే రె ు ఐస్‌క్రీంలు తెచ్చాడు. ఒకటి ఆమెకు ఇచ్చి, ఇంకొకటి తను తినసాగాడు ి మాట్లాడకుండా.

ఆమె తింటూ, అతడేమీ మాట్లాడక వడంతో–''ఏదో మాట్లాడాలన్నావ్?'' అంది.

''మాట్లాడదాం. ముందు ఐస్‌క్రీం తిను

''ఏం? తింటూ మాట్లాడకూడదా?''

'దాన్దేముంది!' అన్నట్టు భుజాలెగరేసి, ' యితే విను'' అన్నాడు. ''మా నాన్న నిన్ననే నన్నో ప్రశ్న అడిగారు పెళ్లె డు చేసుకుంటావని. అయితే ఆయన ఊహించినట్టు, 'నా పి.హెచ్.డి. ప ర్తయిపోయాక' అని చెప్పలేదు నేను. 'మీరీ ప్రశ్న ఎప్పుడు అడుగుతారా అ చూస్తున్నాను' అన్నాను''

ఆమెకు విషయం ఏమిటో అర్థమైపోయి ె. తాను ఊహించింది కరెక్టే. ఇతనూ అది అడగటానికే తనను ఇక్కడికి చాడు.

''ఎవరైనా అమ్మాయి మనసులో ఉం ? అన్నారు. అవునన్నాను.'' క్షణం ఆగి ''ఆ అమ్మాయి నువ్వే ఊర్మిళా'' అన్నాడు.

''నన్ను ప్రేమిస్తున్నావా?'' సూటిగా డిగేసింది, అది మామూలు విషయం, తనకు చాలా అలవాటైన విషయం న్నట్టు.

''ఏమో తెలియదు. ఎప్పుడూ ప్రేమలో డలేదు. అందుకనే అది ఎలా ఉంటుందో తెలియదు. నువ్వెందుకో నాకు చ్చావు. అంతే! ఈ'నచ్చడాన్నే' కొంతమంది ఆకర్షణ అంటారు, ఇంకొంత ంది ప్రేమంటారు''

''నువ్వేమంటావ్?''

''ఇష్టం అంటాను''

తినడం పూర్తవడంతో కప్పుని దూరంగ సిరేసి ''నేను లేకుండా బ్రతకలేవా?'' అంది.


''బ్రతకగలను. కానీ నిన్ను పెళ్లి చేసుకు నే ఇంకా సంతోషంగా బ్రతకగలను. నువ్వు ఒప్పుకోకపోతే ఇప్పుడు నేను ంచెం బాధపడినా ఆ కొంచెం బాధే భవిష్యత్తులో పెద్దదవుతుందేమో తెలి దు''

అతని కంఠంలో కనిపించిన సిన్సియా ని చూస్తుంటే అతను చెప్పిందంతా నిజమేననిపించింది. అతని 'ఇష్టాన్ని' ను నమ్మొచ్చనిపించింది.

ఇంతలో దూరం నుంచి రమేష్, ''తిల '' అని పిలిచాడు. వాళ్లిద్దరూ అతని వైపుతిరిగారు. అతనితోబాటు ప్రక్కన ఎవరో అమ్మాయి వుంది! తిలక్‌ను 'ఇలారా' అన్నట్టు సైగ చేశాడు అక్కడ నుంచే.

తిలక్ ఊర్మిళ వైపు చూసి ''ఒన్ మినిట్..'' అని చెప్పి అతని దగ్గరకు వెళ్లాడు.

ఆమెకు రమేష్ తన్నవైపు చూస్తూ తిలక్‌తో ఏదో చెప్తుండడం కనిపించింది. వింటున్న తిలక్ ముఖంలో క్రమంగా రంగులు మారడం కూడా ఆమె స్పష్టంగా గమనించింది. వాళ్లిద్దరి మధ్య జరుగుతున్న సంభాషణ




దేని గురించో ఆమె ఊహించుకోగలదు.

అంతా చెప్పాక, 'ఆపై నీ యిష్టం' అన్నట్టు భుజాలెగరేసి వెళ్లిపోయాడు రమేష్. అతడేనా రోజు క్రితం తను లేకుండా తన జీవితాన్ని ఊహించుకోలేనన్నది? ఇప్పుడు తనకున్న(?) రోగం గురించి అందరికీ ప్రచారం చేస్తున్నది?

ప్రేమంటే ఎంత చులకనయిపోయింది ఇలాంటి మనుషులకి?

తిలక్ వచ్చాక, సరాసరిగా ''రమేష్ ఏం చెప్పాడో తెలుసా?'' అన్నాడు.

''ఏం చెప్పాడు?''

''అతడు చెప్పేడు. ఆమె ఊహించిందే! రమేష్ తనకు చెప్పిందంతా చెప్పాక–''నిజమా?'' అని అడిగాడు.

ఆమె ''కాదు'' అనబోయిందల్లా, ఆగింది. అవునంటే ఇతను కూడా రమేష్‌లాగే వెళ్లిపోతాడేమో అనిపించింది. అదేమీ ఎయిడ్స్ కాదే. చికిత్స ఉన్న జబ్బే! ఇలాంటి జబ్బుకే ప్రేమని శాసించే శక్తి ఉంటే, అది ప్రేమ కాదు, ఆకర్షణ. ఇంకా ఫ్రాంక్‌గా చెప్పాలంటే కామం.

''అవును. ఉంది''

అతడేదో పిడుగు నెత్తిన పడ్డట్టు అదిరిపడి చూడలేదు. అణువంతయినా దూరం జరగలేదు. కాకపోతే వెంటనే మాటలు దొరక్క కాస్త ఇబ్బంది పడ్డాడు, అంతే!

ఆమె అతని ముఖంలోకి చూస్తూ ఫీలింగ్స్ గమనించసాగింది. అతడు కాసేపటికి తలెత్తి, ''బాధపడకు ఊర్మిళా'' అన్నాడు.

''బాధ!'' నిట్టూర్చింది. ''దానివల్ల ఎంత క్షోభ అనుభవిస్తున్నానో ఆ భగవంతుడికే తెలియాలి. నాలాంటి వాళ్లని తెలిసి తెలిసీ ఎవరు పెళ్లి చేసుకుంటారు? చెప్పు–నువ్వు చేసుకోగలవా?''

వెంటనే ''చేసుకోగలను'' అనలేదు అతడు. ''లెప్రసీ ఉండడం–అదేమీ తప్పుకాదు కదా. నువ్వు తప్పేమీ చేయనప్పుడు బాధపడడం, భయపడడం దేనికి?''

''ఈ ఓదార్పులు, ఊరడింపులు బాధను చల్లార్చలేవు తిలక్. ఆ బాధ ఎంత భయంకరమైనదంటే...''

''ఆ బాధ గురించి నాకు తెలీదనుకోకు ఊర్మిళా'' అన్నాడు తిలక్.

ఆమె ఏదో అనుమానమొచ్చి అతని వంక సందేహంగా చూసింది.

క్షణం ఆగి, ''నాక్కూడా లెప్రసీ ఉంది'' అన్నాడు.

అంతే. ప్రక్కనే బాంబు పడ్డట్టు అదిరిపడడం ఆమె వంతయింది. అదురుతున్న పెదవులతో ''తి...ల...క్'' అంది.

''నువ్వు మన పెళ్లికి ఒప్పుకోకముందే నేను ఈ విషయం నీకు చెప్పేవాడిని. కానీ నాకన్నా ముందే నీ విషయం...''

ఆమెకి క్షణం ఏం మాట్లాడాలో పాలుపోలేదు.

''తొందరేం లేదు. మీ ఇంట్లో చెప్పి ఉంచు. రెండు రోజుల తరువాత మళ్లీ కలుస్తాను. నీ నిర్ణయం అప్పుడు చెప్పు'' అన్నాడు.

ఆమె తల ఊపడం మించి మరేం చేయలేకపోయింది.

★★★

''ఇప్పుడతన్ని చేసుకోవడానికి ఒప్పుకుంటావా?'' అడిగింది కవిత.

ఊర్మిళ మాట్లాడలేదు.

''అప్పుడు నేను నీకు చెప్పబోయింది ఇదే. రమేష్ చేసిన దాంట్లో తప్పేముంది? అని నేనంటే నువ్వు 'అంటే?' అని ప్రశ్నించావు. అంటే ఏమిటంటే–అతని స్థానంలో నువ్వుంటే పెళ్లి చేసుకునేదానివా? అని''

''కానీ నేనేమీ రమేష్‌లాగా లెప్రసీ ఉన్న ళ్లని కించపరచలేదే''

''అది అప్రస్తుతం. నేను మాట్లాడుతో ్ తిలక్‌తో పెళ్లి గురించి. ఎవరు ఎవరిని కించపరచి తప్పుచేశారన్న దాని గు ంచి కాదు''

''........''

''చెప్పడం చాలా....చాలా తేలిక ఊర్మి ''

ఆమె ఒక నిర్ణయానికి వచ్చినదానిలాగ ''చేసుకుంటాను'' అంది.

''ఎవరిని? తిలక్‌నే?''

''అవును తిలక్‌నే!''

''రోషం వచ్చిందా?'' అంది నవ్వి-'' షంతో చేసుకోవాలనుకుంటే ఆ ప్రయత్నం మానెయ్యి. ఇప్పుడు రోషా పోతే జీవితాంతం మనశ్శాంతి ఉండదు''

''అలాంటిదేమీ లేదు''

''ఒకసారి ఆలోచించు. నువ్వు ఆ ఉ ర్థం చెప్పకపోయి ఉంటే అతనా నిజం దాచిపెట్టేవాడేమో''

''ఆ విషయం అడ్డుపెట్టుకుని అతన్ని క్షమానించమంటావా?''

''అని నేను అనను'' అంది. ''-మరి ఇ ట్లో పెద్దవాళ్లు ఒప్పుకోకపోతే?''

''నేను ఒప్పిస్తాను''

''గొప్ప సంఘ సంస్కర్తవి అనుకుంట న్నావా?''

''కాదు'' అంది ఊర్మిళ.

''-ఒక మనిషిని అనుకుంటున్నాను''

★★★

ఆమె ఇంట్లో అతని గురించి చెప్పింది ే అతని లెప్రసీ గురించి మాత్రం చెప్పలేదు. మొదట చెప్పి ఒప్పిద్దామనుకు , అది జరిగేపని కాదని అనిపించి చెప్పలేదు.

అటు పెద్ద వాళ్లు, ఇటు పెద్ద వాళ్లూ ాట్లాడుకుని పెళ్లిని రెండు నెలల తరువాత వచ్చే మాఘమాసంలో నిశ్చయిం ారు. పెళ్లి కూడా ఘనంగానే జరిగింది.

అయితే పెళ్లి జరిగిన రెండు రోజుల త ువాత, తొలి రాత్రివేళలో బయట పడిందా విషయం.

★★★

ఆమె పాలగ్లాసుతో లోనికి ప్రవేశించిం

అతడు మంచం మీద పడుకుని, వ చం పందిరికి కట్టిన పూలవంక చూస్తున్నాడు. ఆమె గ్లాసు ప్రక్కనపెట్టి, తని ప్రక్కన పడుకుంది. అతడు ఆమె వైపు తిరగకుండా ఏదో ఆలోచిస్తూ ూలవంకే చూస్తున్నాడు.

ఆమె అతని మీద చేయివేసి, ''తిలక్...'' అంది, చాలాసేపటి తరువాత.

''ఊ...''

''నాకు... నాకు నిజంగా ఏ రోగమూ లేదు'' అంది.

అతడు చప్పున ఆమె వైపు తిరిగాడు. అతడి ముఖం నిండా విస్మయం నిండింది. తను అర్థం చేసుకున్నది నిజమో, కాదో అన్నట్టు ''అంటే నీకు...'' అని ఆగేడు.

ఆమె తలూపింది.

ఆ క్షణం అతడు ఆనందంతో పెట్టబోయిన కేక గనుక గొంతు దాటి బయటకు వచ్చివుంటే, లోపల ఏం జరిగిపోయిందోనని పెళ్లివారంతా హడావుడిగా వచ్చేసేవారు. కానీ ఆ కేకను గొంతులోనే ఆపేసుకుని చటుక్కున ఆమెను కౌగిలించుకున్నాడు. ఆ కౌగిలిలో ఆమెకు ఊపిరి ఆడలేదు.

తను చెప్పిన విషయం ఆనందదాయకమే అయినా, అతడు వ్యక్తం చేస్తున్న ఆనందం దానికి పూర్తి భిన్నంగా ఉండడంతో ఆమె అర్థం కానట్టు చూసింది.

అతడు ఆ కౌగిలిని మరింత బిగిస్తూ-

''నాకూ లేదు!'' అన్నాడు మెల్లగా.

ఈసారి ఆమె అదిరిపడి దిగ్భ్రాంతిగా చూసింది అతని కళ్లల్లోకి.

''అవును ఊర్మిళా'' అన్నాడు.

''మరి....!?''

''నేను అబద్ధం ఆడాను''

''ఎందుకు?''

''నేనా అబద్ధం ఆడి ఉండకపోతే, నీకు నిజంగా లెప్రసీ ఉన్న పక్షంలో నువ్వు మన పెళ్లికి ఒప్పుకోవేమో, ఒప్పుకున్నా ఆ తరువాత ఆనందంగా ఉండలేవేమో అనిపించింది. నేనేదో పెద్ద త్యాగం చేసినట్టు, నీ వల్ల నేనేదో బలైపోయినట్టూ నీలో నువ్వే కుమిలిపోతావేమో అనిపించింది. అలా కాకుండా, అదే వ్యాధి నాకూ ఉందని నేను అబద్ధం ఆడాననుకో...ఇద్దరిలో నేను ఎక్కువ, నువ్వు తక్కువ లాంటి ఫీలింగ్స్ ఏవీ ఉండకుండా, ఆ బాధ నుంచి నిన్ను తప్పించిన వాడిని అవుతాను కదా అనిపించింది. ఇవన్నీ అనిపించి... అనిపించీ...''

ఆ తరువాత అతడిని ఆమె మాట్లాడనివ్వలేదు. అతని పెదవులని తన పెదవులతో పూర్తిగా మూసేసింది.

ఐతే ఆ తొలి రేయి నాటి తొలి ముద్దులో ఇసుమంతయినా శృంగారం లేదు.

వంద శాతం ప్రేమే ఉంది.

---

జావా అనే బ్రెయిన్ చైల్డ్‌తో ఇంటర్‌నెట్‌ని తుపానులా చుట్టేస్తున్న సన్ మైక్రోసిస్టమ్స్ కో-ఫౌండరు-వినోద్ ఖోస్లా!

ప్రపంచంలో ఇప్పుడు 90% కంప్యూటర్లుని నడిపిస్తున్న పెంటియమ్ చిప్ సృష్టికర్త-వినోద్‌దామ్!

లేటెస్టు ఫార్చ్యూన్ మేగజైన్ సర్వే రిపోర్టు ప్రకారం ప్రపంచంలో అత్యధిక ధనవంతులలో మూడవవాడు-విప్రో సి.ఇ.ఓ. ప్రేమ్‌జీ!

ప్రస్తుతం ఎటి అండ్ టి బెల్ లేబ్‌కి ప్రెసిడెంటు- అరుణ్ నేత్రవల్లి!

ప్రపంచంలో నెం.1 వెబ్‌బేస్డ్ ఇ-మెయిల్ ప్రోగ్రాము-హాట్ మెయిల్‌కి సృ ్కర్త -సబీర్ భాటియా!

ఎలక్ట్రానిక్ జెయింట్ హెచ్.పి.జనరల్ మే ేజరు-రాజీవ్‌గుప్తా!

విండోస్ 2000కి టెస్టింగ్ డైరె -సంజయ్ తేజ్ ప్రికా!

## ...వీళ్లంతా మనవాళ్ళే!

ఇవి మచ్చుకి. ఇలా చెప్పుకుంటూ ...తే వందలాది మంది ఉన్నారు. ...ంతా ఎవరు? భారతీయులు!

వీళ్ళందరికీ కలిపి ఓ పేరుంది. ఇండి...న్ మాఫియా లేక ఇంటర్‌నెట్ ...ఫియా అని!

అమెరికాకి వలస వచ్చిన వాళ్ళల్లో కోట్లకి పడగలెత్తిన వాళ్ళు వీళ్ళు! స్థానిక అమెరికా వాస్తవ్యుల కన్నా అధిక ధనవంతులు వీళ్ళు!

'వరల్డ్ హిస్టరీ ఫాక్ట్స్ ఆఫ్ ఇండియా' అనే జర్మన్ మేగజైన్ ఒకటి ఇటీవల ప్రచురించిన డేటా ప్రకారం అమెరికాలో ఇండియన్స్ ఇలా ఉన్నారు:-

మొత్తం ఇండియన్స్: 32.2 లక్షలు
డాక్టర్లు: 38% ఇండియన్సు
సైంటిస్టులు: 12% "
నాసాలో ఉద్యోగస్తులు: 36% "
మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగస్తులు: 34% "
ఐబియమ్‌లో ఉద్యోగస్తులు: 28% "
ఇంటెల్‌లో ఉద్యోగస్తులు: 17% "
జిరాక్సులో ఉద్యోగస్తులు: 13% "

ఇలా చెబుతూపోతే అమెరికాలోని నిపుణులయిన ఇండియన్సు లిస్టు అనంతం! ఇరవై సంవత్సరాల క్రితం అమెరికా నుంచి వస్తున్న ఓ సైన్సు మేగజైన్‌లో ఓ అంచనా ప్రచురింపబడింది. మాటవరసకి మన భారతీయులంతా ఉన్నట్టుండి సైన్స్ అండ్ టెక్నాలజీ ఫీల్డు నుంచి ఒక్కరోజున పెట్టేబేడా సర్దుకొని ఇండియాకి తిరిగి వచ్చేసారనుకోండి- మర్నాటికి యావత్తు అమెరికా నిర్వీర్యమై స్తంభించిపోతుందని!

ఇప్పుడయితే అమెరికాయే కాదు-యావత్తు ప్రపంచం స్తంభించిపోతుంది, గ్లోబలైజేషన్ ధర్మమా అని!

-తటవర్తి రామచంద్రరావు